తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :219 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 22 శుక్రవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



## ఆదానీని తక్షణమే అరెస్ట్ చేయాలి

సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలి

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్

**న్యూఢిల్లీ,నవంబర్21తెలుగు వెలుగు:**

లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

● అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు ● భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు ● అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం ● రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బేరమెంత? ● మూసీలో అదానీ వాటా ఎంతో చెప్పండి ● తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారు? ● తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి ● అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలి ● తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులు ● అందులో మీ భడే భాయ్ వాటాఎంత ? ● మీ అదానీ భాయ్ వాటా ఎంత? ● మీ హైకమాండ్ వాటా ఎంత?.. రేవంత్ రెడ్డి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు ● పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలేవి? ● విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. ● మహిళలను కోటీశ్వరులను చేస్తాడట ● వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు ● సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

# అదానీతో అనుబంధం దేశానికే అవమానం



**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు ప్రతినిధి:**

అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో

## ఎన్నికల హామీలను విస్మరించిన రేవంత్

లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రగతి భవన్ ముందున్న గేట్లు కూల్చి వేశాడు. అదొక్కటి తప్పా ఆయన చేసే పనులన్నీ అప్రజాస్వామ్యకంగానే నడుస్తున్నాయన్నారు. హైడ్రా కూల్చి వేతలు, మూసీ పరీవాహక ప్రాంతం, గ్రూప్ వన్ ఎగ్జామ్, దామగుండం ఇలా ప్రతి పనిని ఏకపక్షంగా చేశారని మండిపడ్డారు. లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. గతంలోనే ఫార్మా సిటీ కోసం 13 వేల ఎకరాలు సేకరించారు. దానిపై రేవంత్ రెడ్డి వైఖరేంటో చెప్పాలన్నారు. ఇప్పుడు మళ్లీ లగుచర్లలో 13 వందల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని విమర్శించారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..

స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి వస్తున్న సందర్భంగా ముందుగానే.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి సీతక్క పలువురు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి రాగానే.. గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాన్ని అందించి, పలువురు అధికారులు కూడా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది. రాష్ట్రపతి కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో, పోలీసులు అడుగడుగునా నిఘా ఉంచారు. రెండు రోజుల పాటు రాష్ట్రపతి పర్యటన సాగుతున్న సందర్భంగా, హైదరాబాద్ పోలీసులు పలు ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.శుక్రవారం మాదాపూర్ శిల్పకళా వేదికగా నిర్వహించే లోక్ మంతన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 దేశాలకు చెందిన 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారని సమాచారం. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా పోలీసులు హైదరాబాద్ లో భారీ బందోబస్తు చేపట్టారు.

## 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు లక్ష్యంగా మారాయి

అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



సంచలన వ్యాఖ్యలు, ఆరోపణలతో నిత్యం వార్తల్లో నిలిచే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబ్రీ మసీద్ తీర్పుతో ముస్లిం ప్రార్థన మందిరాలు కొందరికి లక్ష్యంగా మారాయంటూ ఆయన ధ్వజమెత్తారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు..ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.ఈ విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు. పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

గుంట భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయగలవా

కబ్జాల చరిత్ర మీదే అంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు

**సంగారెడ్డి,నవంబర్21తెలుగు వెలుగు:**

బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు.

వివరాలు 2లో



## ఇది మీ ప్రభుత్వం..

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు.

వివరాలు 2లో



## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా

మోడీని విమర్శిస్తూ...ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్



**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

అదానీ వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్ చేశారు. బీజేపీ, ప్రధాని మోదీపై కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత రాజకీయ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

### ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో పెరుగుతోన్న

## అనాసక్తత ...

మన దేశంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరా హోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చింది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 - 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాడీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 - 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 - 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137- 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126-146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి-మరాఠి-రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 - 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ-జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150-167 సీట్లు, ఎంవీఏ 107- 125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42-47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25-0 సీట్లు, ఇతరులకు 1-4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42-48 సీట్లు, ఇండియా కూటమికి 16-23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35-38 సీట్లు, ఇతరలు 3-5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ-జేవీసీ సర్వే, ఎన్డీఏ 40-44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30-40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.

### అదానీతో అనుబంధం

# దేశానికే అవమానం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. .........యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు.

అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో తెలంగాణ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఆడబిడ్డకో న్యాయం.. ఆదానీకో న్యాయమా

మొదటి పేజీ తరువాయి

ఎన్నిసార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా..? అని కవిత ప్రశ్నించారు.అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత.

### 25న బిఆర్ఎస్

## గిరిజన రైతు ధర్నా

### అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

### డిసెంబర్ 9వ తేదీ నుంచి

## శాసనసభ సమావేశాలు

### పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. అందుకు అనుగుణంగా కులగణను చేపట్టారు. మరోవైపు కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని నిర్ణయించారు. గత పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అవినీతికి సంబంధించి అసెంబ్లీలో వాడీవేడీ చర్చకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

### రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్

## రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను.నువ్వు ఎప్పుడు వస్తావో చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చగలిగాడా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించారు. దీని ఆంతర్యమేమిటని నిలదీశారు. మధ్యలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. రైతులు పండించిన ధాన్యంలో సగం దళారుల పాలయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..దళిత, గిరిజన, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతున్నది. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తన ఆప్తులకు కట్టబెట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

## ఇది మీ ప్రభుత్వం..

మొదటి పేజీ తరువాయి

విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రబభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే %ుటూజ% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. %దీ=ూ% కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 %×ు×% లను అడ్వాన్స్డ్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

### 'బాబ్రీ తీర్పుతో ముస్లిం ప్రార్థనా స్థలాలు

## లక్ష్యంగా మారాయి

మొదటి పేజీ తరువాయి

బాబ్రీ విషయంలో కూడా ఇలాగే వ్యవహరించారు. అవతలి వారి వాదన కూడా వినకుండానే కోర్టు ఆదేశాలిచ్చిన గంటలోపే బాబ్రీ తాళాలు తెరిచారంటూ' అసదుద్దీన్ రాసుకొచ్చారు. ఇంతటి వేగాన్ని సాధారణ కేసుల్లో ఎందుకు చూపించరంటూ అసదుద్దీ ప్రశ్నించారు. కోర్టులు ఇలా ఆదేశాలను ఇస్తూ పోతుంటే ప్రార్థనా స్థలాల చట్టం కేవలం చిత్తు కాగితంతో సమానమవుతుంది. ఇలాంటి వ్యాజ్యాలను వెంటనే కోర్టులకు చేరకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అసదుద్దీన్ గుర్తు చేశారు. వందల ఏళ్ల నుంచి ప్రార్థనల కోసం ఉపయోగిస్తున్న మసీదులపై.. మతపరమైన ప్రేరేపి వ్యాజ్యాలు వేస్తున్నారన్నారు. న్యాయస్థానాలు వీటిని మొదట్లోనే తుంచి వేయాలని అసదుద్దీన్ డిమాండ్ చేశారు.ఇదిలా ఉంటే.. షాహీ జామా మసీదును సర్వే చేయాలని మంగళవారం కోర్టు ఆదేశించింది. 1526లో అక్కడ ఉన్న ఆలయాన్ని కూల్చివేసి మసీదు నిర్మించారని మహంత్ దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో కోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చివేశారా లేదా అని తెలుసుకోవడానికి మసీదు స్థలంలో ప్రాథమిక సర్వే నిర్వహించాలని కమిషనర్‌గా నియమించిన రమేష్ చంద్ రాఘవ్‌ను సివిల్ జడ్జి ఆదిత్య సింగ్ ఆదేశించారు. నవంబర్ 29వ తేదీలోగా సర్వే నివేదిక ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.

# శేరిలింగంపల్లి సర్కిల్ -20 లో అవుట్సోర్సింగ్ సిబ్బంది దేహావా...!

## -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు

-ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇష్టా రాజ్యం
- అక్రమ నిర్మాణమా అయితే ఆయన్ను కలవలిసిందే
-లేదంటే అంతే సంగతి ఏ పని జరగదు ఇంచు ఫైల్ కదలదు
-టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అతనిది ప్రత్యేక స్థానం
-అదేంటో అంతుచిక్కని 'శ్రీనివాసుని' మహత్యం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ -2%శీ% లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది శ్రీనివాస్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్- 20లో ఒకేచోట తిష్ఠ వేసిన తను ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం సర్కిల్ లోని టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా చేరి నేడు జిహెచ్ఎంసి సర్కిల్ -20 నే తన గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చెలాయిస్తున్నాడని తోటి సిబ్బంది గుసగుసలాడుతున్నారు.

జిహెచ్ఎంసి లోని అన్ని శాఖలకు తానే అధిపతిగా వ్యవహరిస్తూ..ఇక్కడ ఏ చిన్న పని జరగాలన్న అతని చల్లని చూపు,ఆశీస్సులు అనుమతి తీసుకోవాల్సిందేనని బాధితులు అంటున్నారు. ఎంతలా అంటే కనీసం డీసీ దగ్గరకు వెళ్లే దారులు సైతం ఇతని వైపుకు మళ్లుతాయని అంటున్నారు అతని బాధితులు. సర్కిల్ లో ఇతన్ని కలవాలంటే నమో శ్రీనివాస్ అంటూ కలవాల్సిందే. లేదంటే ఏ పని జరగదు అనేది శేరిలింగంపల్లి సర్కిల్ మొత్తం పుకార్లు షికార్లు కొడుతున్నాయంటే ఇతని హవే ఏ రేంజ్ లో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చని స్థానికలు వాపోతున్నారు.

**టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ పెత్తనం...?**

టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అతని మాటే శాసనం ఎవరికి ఏ పని కావాలన్నా నేను ఉన్న అంటూ మొత్తం అన్ని తనై వ్యవహరిస్తూ..అటు అధికారులకు, జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కొరకరాని కొయ్యగా తయారైయ్యాడని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**జోనల్ కమిషనర్ ఆదేశాలు సైతం బేఖాతరు ...**

తాజాగా శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఇతని వ్యవహారంపై సీరియస్ అయ్యారని సమాచారం. ఇతని



ఆగడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో సదరు సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా ఎందుకో మరి కొంతమంది కిందిస్థాయి అధికారులు ఇతన్ని వెనకేసుకొస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కమిషనర్ ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తూ ఇతన్ని పెంచి పోషించడంలో ఆంతర్యమేమిటో వారికే తెలియాలని సర్కిల్ ప్రజలు పెదవి నోటిపై వేలేసుకుంటున్నారు.

# వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి నియోజక వర్గ పరిధి సంగారెడ్డి లోని బుధవారం నాడు సాయంత్రం సంగారెడ్డి జిల్లా కేంద్రమైన పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు మద్యం సేవించి వాహనాలను నడుప రాదని... అలాగే ప్రతి ఒక్క వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ పత్రాలను వారి వెంట తీసుకుని...ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించేవారు హెల్మెట్ ధరించి కారు నడిపేవారు సీటు బెల్టు ధరించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు వాహన దారులనకి సూచించారు. ఈ తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి ట్రాఫిక్ ఎస్సైలు మరియుసిబ్బంది ఉన్నారు....







# మన కులమే మనకు వజ్రాయుధం

- భవిష్యత్తుకు పునాది కులగణన
- కులగణన సర్వేకు సహకరించాలి -
బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

**( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 21)**



బీసీలు రాజ్యాధికారం కైవసం చేసుకోవడానికి ఈ కులగణన వజ్రాయుధమని, భవిష్యత్తుకు పునాది లాంటిదని, కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో జరుగుతున్న కులగణన సర్వేకు సహకరించని వారి భారతదేశ పౌరసత్వాన్ని రద్దు చేసి ఉత్తర కొరియాకు పంపించాలన్నారు. వచ్చే అన్ని ఎన్నికలకు ఈ సర్వే పునాదిరాయి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పిడికెడు శాతం లేని అగ్రకులాల వాళ్లు రాజ్యాధికారం ఏలుతుంటే.. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలం మాత్రం ఓట్లు వేసే యంత్రాలుగా..జెండాలు మోసే బానిసలుగా మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకతీతంగా బీసీ బిడ్డలు పనిచేస్తేనే మనకు రాజ్యాధికారం సిద్ధిస్తుందన్నారు. కులగణనను బీసీలు తేలికగా తీసుకోవద్దని, రాబోయే తరాల మన బిడ్డల కోసం..వారి హక్కుల కోసమైన సర్వేకు సహకరించాలన్నారు. ఎన్నో పోరాటాలు చేస్తేనే ఈ సర్వే జరుగుతుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పీసీసీ అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కులగణన సర్వే జరుగుతుందని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా కులగణన జరగడం లేదన్నారు. స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ వాళ్ళు తీసిన లెక్కలే ఇప్పటి వరకు ఉన్నాయని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణలో మాత్రమే ఈ సర్వే జరుగుతుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, నక్సలైట్ల ఉద్యమం, తెలంగాణ మలిదశ ఉద్యమం ముందుండి నడిపించింది బీసీలేనన్నారు. ప్రాణ త్యాగాలు బీసీలు చేస్తే..భోగభాగ్యాలు అగ్ర కులాల వారు అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు.

# పాతబస్తీలో అర్ధరాత్రి యువకుడి దారుణ హత్య

**హైదరాబాద్:నవంబర్ 21 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ పాతబస్తీలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు హత్యకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఫలక్ నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో ఫాతిమా నగర్ వట్టే పల్లి వద్ద సాజిద్ అనే వ్యక్తిని తన ఇంటి వద్ద పాత కక్షలతో సిద్ధిక్ అనే వ్యక్తి కత్తులతో దాడి చేసి హత్య చేసాడు విషయాన్నీ తెలుసుకున్న పోలీసులు.. ఆ తరవాత సంఘటన స్థలం చేరుకున్నారు. పోలీసులు సాజిద్ ని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతి చెందాడు. అయితే ఈ హత్యకి గల కారణాలు పాతకక్షలుగా ప్రాథమిక అంచనాగా పేర్కొన్నారు పోలీసులు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి సిద్ధక్ కోసం పోలీసులు వెతుకుతు న్నారు. కేసుకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. హత్య కి గల కారణాలు అక్రమ సంబంధంగా మరో ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. ఫలక్ నామ ఎసిపి సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ సీసీ కెమెరాలు పరిశీలించారు....



# కైరిగూడ ఓపెన్ కాస్ట్ కు మూడవ బస్సును నడిపించాలి: టీబీజీకేఎస్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 21**

రెబ్బెన: టెండరు అయిపోయిందని గత 45 రోజుల నుండి కైరిగూడ ఓపెన్ కాస్ట్ కు సింగరేణి కార్మికుల ను డ్యూటీకి తీసుకుపోయే బస్సు బందు అయిందని వెంటనే అట్టి బస్సులు ప్రారంభించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సింగరేణిలో ఎక్కడ లేని విధంగా సింగరేణి కార్మికుల కోసం ఉచిత రవాణా సౌకర్యం కైరిగూడ ఓపెన్ కాస్ట్ కు ఏర్పాటు చేయించడం జరిగింది. సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వలన సరియైన సమయానికి టెండర్ ప్రాసెస్ చేయకపోవడం వలన ఈరోజు బస్సు రద్దు అయి కార్మికులు ఇబ్బందుల పరిస్థితి ఎదుర్కొంటున్నారు. సింగరేణి యాజమాన్యం ప్రమాద సమయంలో ఉపయోగించే అంబులెన్స్ లేదా ఇతర వాహనాలను ఉపయోగించి కార్మికులను రవాణా చేయడాన్ని టీబీజీకేఎస్ ఖండిస్తున్నది, చాలామంది కార్మికులు అంబులెన్స్ లో ప్రయాణం చేయలేక తమ సొంత వాహనాలపై చలిలో ప్రమాదకర పరిస్థితిల్లో ప్రయాణిస్తున్నారు. ఎవరైనా ప్రమాదంలో గాయపడినా మరణించినా దానికి సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. వెంటనే మూడవ బస్సును సింగరేణి కార్మికులకు మరియు కాంట్రాక్ట్ కార్మికుల కోసం నడిపించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు చంద్రశేఖర్ సమ్మయ్య, కార్నాదం వెంకటేష్, ఆరం కిరణ్, ఏరియా కార్యదర్శిమారిన వెంకటేష్, పిట్ కార్యదర్శి బొంగు వెంకటేష్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం బెల్లంపల్లి ఏరియా అధ్యక్షుడు అంబాల ఓదెలు, అసిస్టెంట్ పి కార్యదర్శి మారిన చందర్, కాయిత స్వామి తదితరులు పాల్గొన్నారు.




# రానున్న వారంరోజులు జాగ్రత్తగా ఉండాలి

## వైద్య ఆరోగ్య శాఖ

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 21**

ఆసిఫాబాద్ : రాబోయే వారం రోజులు జాగ్రత్త, తెలంగాణలో 15 డిగ్రీలకు పడిపోనున్న ఉష్ణోగ్రతలు, ఆ వ్యాధి ప్రబలే అవకాశం. తెలంగాణలో రానున్న వారం రోజులు 15 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఆరోగ్యశాఖ పలు సూచనలు చేసింది. శీతల సమయాల్లోనే ఇన్ఫ్లూయెంజా (%×అటశ్రీబవఅఓు%) పంజా విసిరే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఇన్ఫ్లూయెంజా లక్షణాలుగా పేర్కొంది. ఇది సాధారణ వ్యాధి, కోలుకోవడానికి వారం రోజుల సమయం పడుతుంది. గర్భిణిలు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. అనారోగ్యంగా ఉన్నవారికి దూరంగా ఉండాలి. సరైన నిద్ర, సరిపడా నీరు, పౌష్టికాహారం, చేతులు నిత్యం కడుక్కోవడం వల్ల ఇన్ఫ్లూయెంజా బారిన పడకుండా ఉండవచ్చు, అని వైద్యారోగ్యశాఖ అధికారులు తెలిపారు.



# సదాశివపేట పొట్టి శ్రీరాములు కాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం

**(సంగారెడ్డి జిల్లా జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పొట్టి శ్రీరాములు కాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినిప్రసాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటరాజం హాజరై మాట్లాడుతూ నవంబర్ 24 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను పెంచాలని ముగ్గురిఆడపిల్లల పెండ్లికి ఒకరికి చొప్పున రెండు లక్షల రూపాయలు ఇవ్వాలి అలాగే డెలివరీకి 50 వేల రూపాయలు ఇచ్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు చేపట్టాలని ప్రస్తుతం సహజ మరణానికి ఇస్తున్న దానికంటే 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఇచ్చే విధంగా తక్షణం ప్రభుత్వాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ ప్రసాద్ వెంకటరాజ్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈనెల 24 ఆదివారము రోజున సంగారెడ్డి టీఎన్జీవో భవనంలో జరుగుతున్న భావననిర్మాణ మూడవ మహాసభలను కార్మికులందరూ వందలాదిగా తరలివచ్చి జరగబోతున్న మూడో మహాసభలను జయప్రదం చేయాలని కోరుచున్నాము యొక్క కార్యక్రమానికి హాజరైన నాయకులు పిల్లి శ్రీకాంత్ శంకరప్పఆర్ లక్ష్మి బుజ్జమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు



# పేద కుటుంబానికి అర్థిక సాయం చేసిన

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డ్ పోచమ్మబస్తికి చెందిన పెయింటర్ కరుణాకర్ ఇంట్లో గత గురువారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ జరిగి అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రమాదం వల్ల ఫ్రిడ్జ్,కూలర్,వాషింగ్ మిషన్,టీవీ,ఇతర సామాగ్రి దహనమయ్యాయి. ఇట్టి విషయం న్యూస్ పేపర్ ఆర్టికల్ ద్వారా తెలుసుకున్న బొల్లారం బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి, అతని మిత్రుడు చౌదరి ఇద్దరు కలసి చిరు సాయంగా రూ 10000 బాధిత కుటుంబానిక అర్థిక సహాయం చేయడం జరిగింది. ఆనంద్ కృష్ణారెడ్డి స్నేహితుడు గిరీసాల రుశీశ్వర చౌదరి మాట్లాడుతూ నా మిత్రుడు ఎన్నో సేవా కార్యక్రమం చేస్తున్నాడు నా వంతుగా కూడా ఏదైనా సాయం చేయాలని ఆ పేద కుటుంబం ఇంటి నష్టం జరిగింది కాబట్టి నా వంతుగా సాయం చేయాలని నేను ఒక 5000 ఇచ్చి సాయ పడుతున్నందుకు నాకు చాలా ఎంతోకొంత తృప్తిగా ఉంది వృధాగా డబ్బు ఖర్చు చేయకంటే ఇలా లేని పేద వాళ్లకు సహాయపడితే మనకు మన మనసుకి ఎంతో సంతోషం కలుగుతుంది ఒకసారి చేసి చూడండిఅని అన్నారు. నా మిత్రుడు నన్ను చూసి నాతో ఒక భాగం సహాయం చేసినందుకు చాలా సంతోషం కలుగుతుంది నేను కోరుకునేది ఎప్పుడు ఇదే .అందరం కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు మనిషికి మనిషికి సహాయపడితే కష్టం అనేది ఉండదు అని ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. బాధిత కుటుంబం ఆనంద్ కృష్ణా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది...!



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విస్డం విద్యార్థులు

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్. నవంబర్ 21.**

జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పెల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అండర్ 8/10/12 పోటీలలో విస్డం హై స్కూల్ రాయికల్ కి చెందిన విద్యార్థులు 50 మీ పరుగు పందెం మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో బొమ్మేన లోకేశ్వర్ స్వర్ణం మరియు రజతం, గడ్డం తన్మయ 50మీ మరియు 300 మీ పరుగు పందెం లో కాంస్యం ,చౌడారపు దేవాన్షి(స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో కాంస్యం ), పెద్దిరెడ్డి హర్షిత్ రెడ్డి (50 మీ పరుగులో కాంస్యం )పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, విజ్డం హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అభినందించి మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు.




# పరిశుభ్రత పై అవగాహన

**రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల .**

**తెలుగు వెలుగు ప్రతినిధి. రాయికల్ నవంబర్ 21.**

రాయికల్.గురువారం రోజున ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉదయ్ కిరణ్ విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ఇంటి పరిసరాలను మరియు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు కాల కృత్యముల తర్వాత మరియు భోజనానికి ముందు కాళ్లు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు వ్యాధిగ్రస్తులు అయినప్పుడు ఆంటీ బయోటిక్స్ ను డాక్టర్ సలహా ప్రకారం వాడాలని సూచించారు సొంత వైద్యం చేసుకోకూడదని సూచించారు సూక్ష్మజీవులు టాక్సిన్ ల బారిన పడకుండా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు పంచదార ఆయిల్ ఫుడ్స్ ప్రాసెస్డ్ మాంసాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి విటమిన్లు పోషకాలు ఎక్కువగా ఉండే కూరగాయలను తినాలి అని విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మకాయ ఆరెంజ్ లాంటి రసాలను తీసుకోవాలని ప్రతి రోజు ఒక కోడిగుడ్డును తినాలి అని విద్యార్థులకు సూచించారు పరిసరాలు పరిశుభ్రత పై క్విజ్ ను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మోసరపు సంతోష్ డాటా కంప్యూటర్ ఆపరేటర్ పవన్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్ రవీందర్ మల్లేశం గంగా జమున సత్యనారాయణ నాగరాజు తిరుమల గంగాధర్ వనిత శివానందం పారి పెల్లి గంగాధర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 21**

ఆదిలాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం గురువారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగింది. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు, రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా చేపట్టిన కులగణన ,రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సుగుణక్క పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఎంపీ మల్లు రవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలపై చర్చించుకున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

**పెండింగ్ బిల్లులు, డి.ఏలు వెంటనే విడుదల చేయాలి**

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్**

**మెదక్, నవంబర్ 21:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ అన్నారు. మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో సిఐటియు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్,కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారుఈ ఉద్యోగుల సమస్యలు సుదీర్ఘకాలంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందన్నారు. ఉద్యోగ వ్యతిరేక వైఖరి అవలంబించిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా "ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం" అంటూ ఇప్పటివరకు ఏ ఒక్క సమస్యను నిర్దిష్టంగా పరిష్కారం చేయలేదన్నారు. 2వ పిఆర్సి, పెండింగ్ బిల్లులు, డి.ఏలు, 317 జీఓ సమస్యలు పరిష్కారం చేయట్లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర నిరాశలో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ప్రారంభంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాలతో జరిగిన సమావేశంలో కొన్ని హామీలు ఇచ్చారన్నారు. తర్వాత కాలయాపన జరగడంతో సెప్టెంబర్ 24వ సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడి, ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చి, కార్యచరణ ప్రకటించడంతో.. సంఘంగా నాయకులతో సమావేశమయ్యారన్నారు. ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల కోరికలకు అనుగుణంగా కాకుండా ఒక డి.ఏ మాత్రమే ప్రకటించి, మిగిలిన సమస్యలన్నిటిని పెండింగ్ లో పెట్టిందన్నారు. మంత్రివర్గ సంఘం వేసి చేతులు దులుపుకుందన్నారు. ఈ చర్యలు ఉద్యోగుల ఆశలను అడియాశలు చేశాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, సంక్షేమ పథకాలను సాకుగా చెబుతూ ఉద్యోగుల డిమాండ్లను పక్కన పెడుతుందన్నారు. తెలంగాణ తొలి పిఆర్సి జీఓలు 2021 జూన్ లో విడుదల చేసి 2018 జులై నుండి ఉద్యోగులకు వర్తింపజేశారు, 2023 జూలై కాలపరిమితి ముగిసినప్పటికీ, 16 నెలలు గడిచిన ఇప్పటికి పిఆర్సి కమిషనర్ తో ఉద్యోగుల సంఘాలతో సంప్రదింపులు పూర్తయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా 51 శాతం ఫిట్ మెంట్ తో 2వ పిఆర్సి రిపోర్టు తెచ్చుకున్నప్పటికీ, అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందుతుందన్నారు. కాంట్రాక్ట్, ఔట్




సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పిఆర్సి లో అన్యాయం జరుగుతుందన్నారు. 2021 జూలై లో జీఓ నెంబర్ 60 ద్వారా వేతనాలు సవరించిన పర్మినెంట్ ఎంప్లాయ్ యొక్క మినిమం బేసిక్ ఇవ్వకుండా గతంలోని వేతనంపై 30 శాతం మాత్రమే పెంచి ఉద్యోగులకు ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. ఈ చర్య వల్ల 15,600/-, 19500/- 22,750/- లు మాత్రమే ఉద్యోగులు వేతనం పొందుతున్నారు. 2018 కాకుండా 2021 జూన్ నుండి అమలు చేసి కొన్ని డిపార్ట్ మెంట్ లలో ఇంకా ఆలస్యం చేస్తున్నారన్నారు. కాబట్టి ఈసారి అలా కాకుండా పర్మినెంట్ ఉద్యోగులతో పాటు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా నిర్ణయించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 2022 జూలై నుండి 2024 వరకు 5 డి.ఏలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ హయంలో 3, కాంగ్రెస్ కాలంలో ఇప్పుడు 2 డి.ఏలు పెండింగ్ లో పడ్డాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు అందరూ 5 డి.ఏల కోసం పోరాడితే 252 జూలై నాటికి డిఎ 3.64 శాతం మాత్రమే మంజూరు చేసిందన్నారు. ఇంకా నాలుగు డి.ఏలు పెండింగ్ లో పెట్టిందన్నారు. ఆర్థిక పరిస్థితి షాక్ తో ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వకపోవడం అన్యాయన్నారు. కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి - సమాన వేతనం అమలులో డిఏ, హెచ్ఆర్ఏ, తదితర అలవెన్స్ కూడా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ విభాగాలలో ప్రతి శాఖలో వీరి సేవలు చాలా కీలకంగా ఉన్నాయన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం నాన్చివేత ధోరణి వీడనాడి, కమిటీల పేరున కాలయాపన చేయకుండా, ప్రభుత్వ ఉద్యోగుల కాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు, జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎ మల్లేశం, కోశాధికారి నర్సమ్మ, నాయకులు నాగరాజు, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**లగచర్ల ఘటనపై విమర్శించిన వ్యాఖ్యలు ఎవ్వరిని ఉద్దేశించి మాట్లాడినవి కావు**

**పార్టీ ప్రతిష్ట కోసమే వ్యాఖ్యలు నాయకులు సహృదయంతో స్వీకరించాలి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రాజశేఖర్ ఆవుటి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటనపై చేసిన వ్యాకలు ఎవరిని ఉద్దేశించి మాట్లాడిన కావని నాయకులు ఎవరు తప్పుగా భావించొద్దని జిల్లా అధికార ప్రతినిధి ఆవుటి రాజశేఖర్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లగచర్ల ఘటన వ్యాఖ్యలపై ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు కోసం భూసేకరణ జరుగుతున్న తరుణంలో ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడి వారికి కీడు చేయవద్దని నేను చేసిన వ్యాఖ్యలు పార్టీకి మేలు జరిగే విధంగా ఉన్నాయన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి సహృదయంతో మంచి మనసుతో అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. నా వ్యాఖ్యలపై అపార్థం చేసుకోవద్దని నా యొక్కవిజ్ఞప్తి అని తెలియజేశారు. నేను చేసిన వ్యాఖ్యల వల్ల వారు బాధపడటం తగదన్నారు. కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి జిల్లా కలెక్టర్ ని పరామర్శించిన తర్వాత ఫార్మా కంపెనీ కోసం గానీ ఇతర కంపెనీల కోసం గానీ భూసేకరణ ఆగదు అని అనడము ప్రజలలో మనకు వ్యతిరేకత తెచ్చే విధంగా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా , సీనియర్ నాయకునిగా స్పందించి, కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వ్యతిరేకత రావద్దనే ఉద్దేశంతోనే వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు.అలాగే రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు జడ్పిటిసి ఎన్నికలు సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు ఉన్న తరుణంలో భూమి కోల్పోతున్న రైతులకు వ్యతిరేకంగా వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దని గట్టిగా సూచించాను. నేను చేసిన సూచనలు సహృద్భావంతో స్వీకరించి ప్రజలకు మేలు చేయాలని తిరుపతిరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు . మొట్ట మొదటి నాయొక్క రాజకీయ గురువు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ మల్కోడు మాణిక్ రావు , అలాగే ప్రస్తుత నాకు రాజకీయ గాడ్ ఫాదర్ మాజీ మంత్రి ప్రస్తుత శాసన సభాపతి పార్టీని నిబద్ధతతో కాపాడుకోవాలి పార్టీకి ఎవరి వ్యాఖ్యలైన ఇబ్బందుల పాలు చేస్తే నష్టం కలిగించే వ్యాఖ్యలు చేస్తే సరైన దారిలో పెట్టి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేయాలని నేర్పించారన్నారు. ఎవరిని బాధ పెట్టే విధంగా మాట్లాడడం నాకు వారు నేర్పలేదన్నారు.ఎవరి వలన పొరపాట్లు జరిగినా , తప్పు జరిగినా మంచి మాటలతో , పార్టీకి జరిగే నష్టాన్ని ఆపడంలో భాగంగా పొరపాటులను సరిదిద్ది పార్టీ కోసం నిజాయితీగా నిష్కర్షగా పనిచేయాలని నేర్పించారని వ్యాఖ్యానించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీలో పెద్ద వారైనా , చిన్న వారైనా పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినప్పుడు పార్టీకి జరిగే నష్ట నివారణ చర్యలలో భాగంగా మాత్రమే నేను మాట్లాడడం జరిగిందన్నారు. ఏ విషయంలో అయినా ఎవరిని బాధ పెట్టే విధంగా గాని వారిని ఇబ్బంది పెట్టే విధంగా గాని మాట్లాడడం నా ఉద్దేశం కాదన్నారు. మనం ప్రభుత్వంలో ఉండి ప్రజలకు వ్యతిరేకమైన మాటలు మాట్లాడితే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విముఖత ఏర్పడుతుంది కాబట్టి నిజాయితీగల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎప్పుడు పార్టీ మేలుని కోరుకుంటారని తెలియజేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రస్తుత ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పై గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రజల తరఫున సమస్యల మీద పోరాటం చేయడం జరిగిందన్నారు. ప్రజలు మనల్ని అధికారంలోకి తీసుకొచ్చిన తర్వాత కూడా మనం ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడవద్దు ప్రజలకు ఏదైతే అవసరమో దాన్ని మాత్రమే మనము ఆచరణలో పెట్టాలని నా సూచనగా చెప్పడం జరిగిందన్నారు. గత దశాబ్దాల కాలం నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తగా , జిల్లా అధికార ప్రతినిధిగా పార్టీని కాపాడుకోవడమే నా ప్రథమ కర్తవ్యంగా భావించి మాట్లాడడం జరిగిందని తెలియజేశారు. నా సూచనలను సహృదయంతో స్వీకరించి ప్రజలకు మేలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. నా సూచనలకు ఎవరు బాధపడే అవసరం లేదని ఆయన కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరగాలని , ప్రజలకు ఎలాంటి నష్టం జరగరాదని నా అభిప్రాయం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నిర్మాణాత్మకంగా ప్రభుత్వాన్ని నడపాలి , ప్రజలకు



ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని పద్ధతితో పరిపాలనను కొనసాగిస్తుందని ఆశిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ జిల్లాలో,అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు,అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కూడా తప్పకుండా దక్కాలని కోరుకోవడం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా నా అభిప్రాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు రాత్రింబవళ్లు పనిచేసిన ప్రతి కార్యకర్త నాయకుడు నేటి ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో సముచిత స్థానంలో ఉండాలని కోరుకోవడం తప్పు కాదు కదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ రక్షణ నా ధ్యేయం ప్రజల పరిరక్షణ నా కర్తవ్యం అని తెలియజేశారు.

# పీఏసీ చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ..

**వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి నామినేషన్..**

**పయ్యావుల కీలక వ్యాఖ్యలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. పీఏసీ చైర్మన్ ను సభ్యులు ఎన్నుకుంటారు. సుమారు 20 మంది ..ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం అసెంబ్లీకి వచ్చిన ఆయన నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ ను ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ బలపర్చారు. ప్రతిపక్షానికే పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని, ఆ పదవిని ప్రతిపక్ష పార్టీ వైసీపీకి ఇవ్వాలని ఆ పార్టీ కోరుతుంది. పీఏసీ కమిటీలో 12 మంది సభ్యులు ఉంటారు. శాసనసభ నుంచి తొమ్మిది మంది, మండలి నుంచి ముగ్గురు ఉంటారు. అసెంబ్లీ సభ్యుల నుంచే చైర్మన్ నియమితులవుతారు. శాసనసభ స్పీకర్ దీనిపై నిర్ణయం తీసుకుంటారు.వాస్తవానికి.. పీఏసీ సభ్యుడిగా ఎన్నిక కావడానికి 18మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి. కానీ, వైసీపీకి ఉన్నది 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. గతంలో ప్రతిపక్షంగా ఉన్న టీడీపీకి ఒక్క సభ్యుడిని ఎన్నుకునేంత బలం ఉండటంతో పయ్యావుల కేశవ్ కు అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షం నుంచి పీఏసీ చైర్మన్ ఉండాలన్న సంప్రదాయం మేరకు ఆయననే చైర్మన్ గా నియమించారు. ప్రస్తుత అసెంబ్లీలో మాత్రం ఒక్కరిని ఎన్నుకునేంత బలం కూడా వైసీపీకి లేదు. అయితే, ప్రస్తుతం వైసీపీ చైర్మన్ బరిలోకి దిగడంతో పీఏసీ





చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. పీఏసీ చైర్మన్ ను సభ్యులు ఎన్నుకుంటారు. సుమారు 20 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటేనే ఎవరైనా పీఏసీ సభ్యుడిగా ఎన్నికవుతారు. ఎన్నికైన వారిని పీఏసీ చైర్మన్ గా స్పీకర్ నామినేట్ చేస్తారని పయ్యావుల అన్నారు.

# స్వయంకృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ... ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ..

### వృత్తి టిఫిన్ సెంటర్ నిర్వహణ ప్రవృత్తి కళాకారుడిగా కళా రంగంలో రాణించడం.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21 )**

వృత్తిరీత్యా చిన్నబండికొట్టు (హొటల్) పెట్టుకొని జీవనం పొందుతున్నప్పటికి.. ప్రవృత్తి మాత్రం గత 45 ఏళ్లుగా కళా రంగంపై తన కున్న మక్కువను ప్రదర్శిస్తూ పలువురిచే హౌరా(శభాష్) అనిపించుకుంటున్న హొటల్ సత్తెన్న(సత్యనారాయణ)పై ప్రత్యేక కథనం.తన కుటుంబంలో కళాకారులంటూ ఎవరూ లేకపోయినప్పటికీ ప్రతి వ్యక్తి తన జీవితంలో ఏదో ఒక కళలో ప్రావీణ్యం సంపాదించినట్లయితే సంఘంలో ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం దానంతట అవే లభిస్తుందనే నమ్మకంతో ఓ చిరు(హొటల్) వ్యాపారి స్వయం కృషితో 45 ఏళ్లుగా కళారంగంలో రాణిస్తూ అనేక అవార్డులు, రివార్డులు అందుకోవడమే కాక అధికారులు ప్రజాప్రతినిధుల చేత సత్కారాలు పొందుతూ అభిమానుల చేత ప్రశంసలు అందుకుంటు ఔరా అనిపించుకుంటున్నాడు. వివరాలలోకెళితే..! మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామానికి చెందిన శ్రీమతి తెల్లోజు వజ్రమ్మ, శ్రీ లక్ష్మి నర్సయ్యల ఏకైక కుమారుడైన తెల్లోజు సత్యనారాయణ చెంజర్లలో ప్రాథమిక విద్య, మానకొండూర్ లో ఉన్నత విద్యను పూర్తి చేసిన తరువాత జీవనోపాధి నిమిత్తం 45 ఏళ్ల క్రితం హుజూరాబాద్ కు వచ్చి వరంగల్ రోడ్డులో ఓ ఇడ్లీ బండి పెట్టుకోవడం ద్వారా స్థానికులందరికి సుపరిచితులయ్యారు. చిన్నతనం నుండి సాంఘీక, పౌరాణిక నాటకాల పట్ల ఎంతో మక్కువ కలిగిన సత్యనారాయణ గత 45 సంవత్సరాల నుండి సాంఘిక పౌరాణిక , పద్య నాటకములు పోషిస్తున్నాడు. శ్రీ కృష్ణరాయబారము పద్య నాటికలో అర్జునుడు, నకులుడు, కృష్ణుడు, విధరుడు నాలుగు పాత్రలను పోషించి తనకు తానే సాటి అని ప్రేక్షకుల మన్ననలను అందుకున్నాడు. శ్రీరామాంజనేయ యుద్ధం పద్య నాటకంలో శ్రీరాముడు పాత్ర పోషించి ప్రజల మరియు పెద్దల మన్ననలు పొందినారు. 2004లో హుజురాబాద్ లోని నటరాజ నాటక కళాకారుల సంక్షేమ సంఘంలో సభ్యత్వం పొంది అనేక చోట్ల సత్యనారాయణ తన కళ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. హుజూరాబాద్ మనవతా కల్చరల్ అసోసియేషన్ లో ఉపాధ్యక్షుడైన తుపాకుల మొగిలయ్య దర్శకత్వంలో రూపొందించబడిన జంగపిల్లి నాటికలో సమ్మయ్య పాత్ర పోషించి అనేక మందిచే ప్రశంసలు అందుకున్నారు. 2006 డిసెంబర్ లో బ్రహ్మంగారి జీవితచరిత్ర నాటికలో పరిపూర్ణయాచారిగా, రైతు -గోపయ్యగా, గోవిందయ్యగా పలు పాత్రలు పోషించి తన నటనాచాతుర్యాన్ని చాటుకున్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికశాఖ 2007 సెప్టెంబర్లో 150 సంవత్సరాల ప్ర ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం సిపాయిల తిరుగుబాటుపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నానా సాహెబ్ పాత్ర పోషించి నిజామాబాద్ జిల్లా అప్పటి కలెక్టర్ రామాంజనేయులచే ప్రశంసలను, ప్రశంసాపత్రాన్ని పొందారు. కరీంనగర్, నిజామాబాద్ లో జరిగిన శాతవాహన ఉత్సవాలలో పాల్గొని కలెక్టర్లచే ప్రశంసలు పొంది ప్రశంస పత్రాలు అందుకున్నారు. 2019లో కళాకారుల సభ, ఈ 69 న్యూస్ వారి ఆధ్వర్యంలో సన్మానం, ప్రశంస పత్రాలు పొందినారు. కళా



రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2021లో ప్రశంసా పత్రం, సన్మానం పొందినారు. అదే సంవత్సరంలో తెలుగు నాటక రంగ పురస్కారం అందుకున్నారు. 2023 ఫిబ్రవరిలో హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో ప్రదర్శించిన తన కళకు ప్రశంసా పత్రం, సన్మానం అందుకున్నారు. 2023 సెప్టెంబర్ లో తెలుగు వెలుగు సాహితీ వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ హైదరాబాదు లో సత్యనారాయణ తెలుగు వెలుగు జాతీయ అవార్డు అందుకున్నారు. అదే నెలలో మహానంది జాతీయ పురస్కారం, ప్రశంసా పత్రంతో పాటు సన్మానం పొందినారు. 2014లో అప్పటి కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా గ్రామీణ కళామీదుగా అవార్డు అందుకున్నారు. 2008 ఫిబ్రవరిలో శ్రీ కృష్ణరాయబారము, పద్మ నాటికలో నకులుని పాత్రను పోషించడం తనకు మంచి గుర్తింపును తెచ్చిందని సత్యనారాయణ తెలిపారు. కళారంగంలో నన్ను ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి, ప్రశంసలు, అవార్డులు అందజేసిన కళా సంస్థలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కళాకారుడు తెల్లోజు సత్యనారాయణ తెలిపారు.గత 45 సంవత్సరాలుగా నాటక కళా రంగంలో రాణిస్తూ ఇప్పటికీ ఔరా అనిపించుకుంటున్న సత్యనారాయణ హుజురాబాద్ ప్రాంతంతో పాటు జిల్లాలోనే కాక, రాష్ట్రంలోని కళా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణం.

# ఇందిరా నగర్ లో 23 న మహా కాల భైరవ అష్టమి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**
**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 21**



రెబ్బెన: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో శనివారం 23 వ తేదీన మహా కాల భైరవ అష్టమి (కాల భైరవ జయంతి) నిర్వహించబడును అని ఆలయం అర్చకులు దేవార వినోద్ స్వామి అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవార వినోద్ స్వామి మాట్లాడుతూ అప్పుల ఇబ్బందులు, భూ సమస్యలు, వ్యాపార ఉద్యోగాలలో ఇబ్బందులు, మొదలు పెట్టిన పనులకు ఆటంకాలు కలగడం, శత్రు పిడ, శని , రాహు కేతు, కాల సర్ప దోషాలు, ఎంత ప్రయత్నం చేసిన వివాహాలు కాకపోవడం, రాజకీయ పరంగా ఎదగడం కోసం కాల భైరవ అష్టమి రోజు స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి పూజలు నిర్వహించి, భైరవ స్వామికి ఎంతో ఇష్టమైన మినప గారెలు దండ (21) మరియు కూష్మాండ (గుమ్మడికాయ) దీపం పెడితే తప్పక మీరు కోరిన కోరిక నెరవేరుతుంది అని తెలిపారు. శనివారం రోజు సాయంత్రం కాల భైరవ స్వామి హోమం ఉంటుంది, కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించి తరించండి అని అన్నారు.

# యువత వ్యాపార రంగంలో రాణించాలి.

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

గురువారం నాడు సదాశివపేట పట్టణంలో నందిని హెయిర్ సెలూన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్.ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో రాణించాలని స్వశక్తితో ఉపాధిని ఎంచుకోవాలన్నారు.యువత తలుచుకుంటే ఎంతటి వ్యాపార రంగంలోనైనా విజయం సాధిస్తారన్నారు. నందిని హెయిర్ సెలూన్ యజమాని బాలరాజును చింత సాయినాథ్ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కలీం పటేల్, 23వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎగమామిడి అనంతమ్మ, నరసింహారెడ్డి, శ్యామల రాజేందర్, శ్రీనివాస్, నక్కల రాజు, ఆబిద్, మహమూద్ బాలరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 18 వ మహాపడి పూజ మహోత్సవ ఆహ్వాన కరపత్రికను పులిమామిడి రాజుకు అందించిన బత్తుల అనిల్ గురు స్వామి

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలో అనిల్ గురుస్వామి నిర్వహించేటటువంటి 18వ మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ పడిపూజ కార్యక్రమం తేది : 24-11-2024 ఆదివారం రోజున సాయంత్రం 6:30 నిమిషాల కు ప్రారంభించబడుతుందని వారు తెలియజేశారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఈ అయ్యప్ప దీక్షలను చేపడతామని, దీక్ష అనంతరం ప్రతి స్వామి కూడా తన ఇరుముడితో శబరిమలకు వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని వారు తెలియజేశారు. కావున నేను నిర్వహించేటటువంటి ఈ 18వ మహా పడిపూజ కార్యక్రమానికి వివిధ గ్రామాలలో మరియు మండలాలలో మరియు స్థానికంగా గాని, అయ్యప్ప మాలను ధరించినటువంటి గురుస్వాములు, కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గదా స్వాములు మరియు భక్తులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేసి, మేము ఏర్పాటు చేసే ఆతిథ్యాన్ని స్వీకరించాలని అనిల్ గురుస్వామి కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సిద్ధ స్వామి, అభి స్వామి, రాగం అనిల్ స్వామి, మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, బోయిని రమేష్, నల్ల ఆనంద్, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటారు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 నవంబర్ 21**



అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న హామీలు అమలు కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు ఇచ్చిన పథకాలను అమలు చేయండి కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తికావస్తున్న పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు రుణమాఫీ రైతుబంధు రైతు బీమా మహాలక్ష్మి కల్యాణ లక్ష్మి తులం బంగారం ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటే పోతే ఏ ఒక్క హామీని అమలు చేయలేకపోయారని విమర్శించారు. ఆయనప్పటికీ విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవడం కాంగ్రెస్ పార్టీకే సిగ్గుచేటని విమర్శించారు. సంబరాల్లో ఉన్న చిత్తశుద్ధి హామీలను అమలు చేయడంలో లేదని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశు ద్ధి ఉంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆ తర్వాత విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవాలని డిమాండ్ చేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన తుమ్మల యుగంధర్

**తెలుగు వెలుగు ఖమ్మం నంబరు 21**

ఈ రోజు రఘునాథపాలెం మండల కేంద్రంలో యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారి చేతుల మీదుగా పది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,ఆరు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది....ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాతా రఘురాం,గుడిపూడి రామారావు,రెంటాల ప్రసాద్ మందా బుచ్చిబాబు,నంద్య నాయక్,బోడ ఉపేందర్ నాయక్ ,రెంటాల ప్రసాద్,పందుల ఉపేందర్, బాణోత్ కృష్ణ,విజయ్,జక్కుల రామయ్య బాణోత్ తావుర్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు యలనాటి కోటేశ్వరరావు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.......



# పెద్ద శంకరంపేట్ గురు స్వామికి సన్మానం..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో గత 32 సంవత్సరాలు గా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకుంటూ అయ్యప్ప దీక్ష చేస్తున్న రామచంద్రచారి గురుస్వామికి హైదరాబాదు నుండి వచ్చిన అయ్యప్ప స్వాములు సన్మానం చేశారు హైదరాబాదులోని బీరంగూడ ప్రాంతంలో ఉండే అయ్యప్ప స్వాములు ప్రతి సంవత్సరం పెద్ద శంకరంపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో రామచంద్ర చారి గురుస్వామి చేతులమీదుగా మాల ధారణ చేస్తూ వస్తున్నారు గురువారం మణికంఠ స్వాముల తో పాటు పలువురు స్వాములు మాలధారణ చేశారు ఈ సందర్భంగా హైదరాబాద్ స్వాములు గురు స్వామిని భక్తితో సన్మానించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మురళి పంతులు గురుస్వామి పలువురు స్వాములు పాల్గొన్నారు.



# బాల్యం దశలోనే విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలి,

### సిఐ రేణుక రెడ్డి

**సంగారెడ్డి జిల్లాఆల్లదుర్గ్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-**

సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,అల్లాదుర్గ్ : బాల్యం దశలోది విద్యార్థులు మూఢనమ్మకాలు వీడాలని సిఐ రేణుక రెడ్డి, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సీఐ రేణుక రెడ్డి , ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం శ్రీలత, సౌమ్య, స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, హెడ్ కానిస్టేబుల్ సికందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,






# వివాహ వేడుకల్లో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 21**

నారాయణఖేడ్ మండలం పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామానికి చెందిన బేకరీ మానెప్ప కుమారుడు వివాహ వేడుకల్లో. పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి వధూ వరులను ఆశీర్వదించారు. వారితోపాటు పండరి రెడ్డి .జలీల్. మల్లేష్ గౌడ్ గౌడ్ .నారాయణ. సంఘమేష్. రాములు .పెద్ద సాయిలు .చిన్న సాయిలు. బేకరీ సంగయ్య. బేగరి విట్టల్.తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో చేప పిల్లలను విడిచిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర నవంబర్ 21:**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర, సికింద్లపూర్, గ్రామ పెద్ద చెరువులలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత చేప పిల్లలను స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గురువారం స్థానిక చెరువులలో వదలడం జరిగింది. హత్నూర పెద్ద చెరువులో 42000 సికేంద్లపూర్ లో 50000 వేల చొప్పున చేప పిల్లను వదలడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో 79 పెద్ద చెరువులలో 50% చేప పిల్లలను వదులుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి బొచ్చ, రవుట, వివిధ రకాల చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అందుకు ముదిరాజ్ సంఘాలు బలోపేతానికి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు, మాజీ లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ మాయని శ్రీకాంత్,నాయకులు ఆగమయ్య, మహేష్, నరేందర్, బిక్షపతి, అజ్మత్ అలీ, మాయని వీరేందర్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాలికల అభ్యున్నతికి కార్పొరేట్ కంపెనీలు చేయూత అందించాలి:

## జిల్లా విద్య అదికారి వెంకటేశ్వర్లు.

ప్రిన్స్ పైప్స్ సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

టాయ్లెట్ ల నిర్మాణం మరియు పునరుద్దీకరణ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట నవంబర్ 21 )**

బాలికల సంక్షేమం కోసం స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయం సంగారెడ్డి జిల్లా విద్య అదికారి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రిన్స్ పైప్స్ కంపనీ, సత్వా కన్సల్టెన్సీ వారి సహకారంతో మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోఈ రోజు అనగా సోమవారం రోజున నిజాంపూర్ , కోనాపూర్, పెద్దాపూర్ గ్రామాల్లో పిల్ల కోసం మహిత సంస్థ ఆద్వర్యంలో కట్టించిన టాయ్లెట్ లను ప్రారంభనచడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్య అదికారి వెంకటేశ్వర్లు మరియు ప్రిన్స్ పైప్స్ కంపనీ ప్లాంట్ హెడ్ రాజశేఖర్, మహిత మల్లికార్జుయం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్స్ పైప్స్ రాజశేఖర్ గారు మాట్లాడుతూ మహితా సంస్థ సదాశివపేట మండలంలో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది దానిని మహిళలు, ఆడపిల్లలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెన్త్ క్లాస్ చదువుతున్నటువంటి పేద అమ్మాయిలకు పదివేల రూపాయలు స్కాలర్షిప్ మహిత సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది తద్వారా వారు ఉన్నత విద్య కొనసాగిస్తారని తెలపడం జరిగింది. అదేవిధంగా సదాశివపేట మండలంలోని ఏడు గ్రామాలకు సంబంధించిన పిల్లలకు ఎడ్యుకేషన్ కిట్స్ అనగా బ్యాగ్స్ , బుక్స్ పేన్స్ , స్కెచ్ పెన్స్ వంటి మెటీరియల్ ఇవ్వడం మరియు టాయిలెట్స్ నిర్మించడం చాలా సంతోషమని డిఇఓ వెంకటేశ్వర్లు గారు తెలిపారు. ఈ సందర్భంగా మహితా సంస్థ మల్లికార్జున రెడ్డి గారు మాట్లాడుతూ మహిళల మరియు పిల్లల పట్ల మేము అనేక కార్యక్రమాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో ఇంకా చాలా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు మహిళల గురించి పిల్లల గురించి చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రాజశ్రీ ,ప్రాజెక్టు కో ఆర్డినట్వర్ రవి, మొబిలిజర్ స్వప్న, రాజు పాల్గొన్నారు.






# ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొట్టకు..

## అభివృద్ధి కంటకులను కూకటివేళ్లతో పీకేయాలని ప్రజలే ఆకాంక్షిస్తున్నారు..

**అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు బంద్ చెయ్..**

**ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే మీకు కంటగింపేందుకు..?**

**అధికారుల పై దాడి అత్యంత దుర్మార్గం ..**

**రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పొద్దా..**

**నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించొద్దా..**

**అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటయ్..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కేటీఆర్ కు హెచ్చరిక.**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 21)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపడుతుంటే ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకు లాగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వ అధికారులపై కిరాయి, మూకలు రౌడీలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకే వెళితే అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు ఆఫ్రికాలోని బనానా రిపబ్లిక్ లాలో కూడా చోటు చేసుకోవని తెలిపారు.గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ కల్పన చేయవద్దా. పరిశ్రమలు నెలకొల్ప వద్దా.. అభివృద్ధి పనులు చేయకూడదా.. అని కేటీఆర్ ను ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ బందిపోట్ల లాగా అమాయక ప్రజలను రెచ్చగొట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వాళ్లు మావాళ్లే అయితే ఏంటి అరెస్టు చేసుకోండి.. మేము చార్లెస్ సోభ్రాజ్ లాగా ఫేమస్ అయిపోతామని విర్రవీగుతున్నారని మండిపడ్డారు. తమకు మహాత్మా గాంధీ కి వచ్చిన సింపతి వస్తదని గల్లా ఎగురేస్తున్నా రని పేర్కొన్నారు. వీధి రౌడీ వేషాలేస్తూ అభివృద్ధి కంటకులు, ఇలాంటి చీడపురుగులను కూకటివేళ్లతో పీకేయాలని ప్రజలే ప్రభుత్వాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులపై అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైనది కాదని, ఇలాంటి విష సంస్కృతిని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇలాగే చేస్తూ ఉంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తుంటే, ఎక్కడ తమ ఉనికి కోల్పోతామనే భయంతోనే బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. 1200 ఎకరాల్లో



పరిశ్రమ ఏర్పాటుచేసి అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే, ఏదో జరిగిపోతుందని కుట్రలు పన్నుతూ అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులను అడ్డుకుంటూ అభివృద్ధి కంటకులుగా బీఆర్ఎస్ నేతలు మారవద్దని, ప్రజలే మీకు గట్టి గుణపాఠం చెప్తారని వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు.

# ఆరు 6 గ్యారంటీల ను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి**

**ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తక్షణం అమలు చేయాలి**

**కోలా లక్ష్మీనారాయణ సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి**

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 21**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్ లు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా వ్యతిరేకమైన విధానాలు కొనసాగిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు అధికారాన్ని చేపట్టాడన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రైతాంగానికి బ్యాంకులలో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు మాఫీ చేయలేకపోయారన్నారు. రైతు భరోసా పథకాన్ని అటక ఎక్కించారన్నారు. రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేసిన ప్రభుత్వాలు తమ మనుగడ కొనసాగించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ పెన్షన్ పెంచుతారని ఆశతో సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న పెంచకుండా ఏదో చేశామని సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఈనాటికీ ఒక్కరికీ అమలు చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక కలగా మిగిలిపోయింది




అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు 1500 ఇస్తామని ఈనాటికి అమలు చేయలేదన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలిస్తామన్నారు కనీసం ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేకపోయారన్నారు. ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు కూలీలకు 12000 భరోసా ఇస్తామని ఎక్కడ అమలు చేయలేకపోయారన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించి కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ సీనియర్ నాయకురాలు పరకాల లక్ష్మక్క, నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పాముల మోహన్ రావు, షేక్ సుబహాన్, వై జానకి, కిషన్, సంగక్క, పొట్లపల్లి ప్రసాద్, ఖాసీం ఖాన్, చిర్రా కృష్ణయ్య, షికారు శ్రీను, రాసబంటి రమేష్, చల్లా ఉపేందర్, జి మస్తాన్, భాను తదితరులు పాల్గొన్నారు.

విప్లవాభివందనాలతో పరకాల లక్ష్మక్క
సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీఖమ్మం డివిజన్ కమిటీ నాయకురాలు
9121565158

# ఐటీ శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసిన రెబ్బెన కాంగ్రెస్ కార్యకర్తలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 21**

మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ మరియు మాతా శిశు హాస్పిటల్ భూమిపూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమల శాఖ, ఐ టీ మంత్రీవర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కుమురం భీం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వాప్రసాద్ రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, మోడెం చిరంజీవి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్, మండల యువ నాయకుడు పుదారి హరీష్, సినియర్ నేత పిర్సింగుల సుబ్బారావు, గుడి డైరెక్టర్ దుర్గం అన్నాజీ, గోగార్ల రాజేష్, మాజీ ఎంపీటీసీ మొర్ల రఘుపతి, చల్లురి ఆత్మరావు, యువ నేత సోనాలే సంతోష్ పాల్గొన్నారు.





# ఈనెల 29వ తేదీన కరీంనగర్‌లో జరిగే దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొననున్న

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివస్ నిలుస్తుంది.2009 నవంబర్ 29వ తేదీన భారత రాష్ట్ర సమితి అప్పటి టీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గారు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి, స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసింది.దీక్షకు వెళ్లే ముందు "తెలంగాణ వచ్చుడో – కేసీఆర్ సచ్చుడో" అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండ వర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసింది.సమగ్ర భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చింది.



# వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచేది ఎప్పుడు,కొత్త పింక్షన్స్ ఎప్పుడు మంజూరు

## నవంబర్ 25న మెదక్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి

## డిసెంబర్ 9న ఛలో హైదరాబాద్ ధర్నా

**మెదక్, నవంబర్ 21:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమం చేస్తామని,డిసెంబర్ 9 న ఛలో హైదరాబాద్ ధర్నా నిర్వహిస్తుమని %చీూ=ఔ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య తెలిపారు.మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్ లో %చీూ=ఔ% మెదక్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు చింతకింది ముత్యాలు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చినారని, అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలావెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, వాటిని తక్షణమే భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేయూలాని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ లో 5 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, సదరం సర్టిఫికెట్స్ రిజెక్ట్ అయినా వారికి సర్టిఫికెట్స్ పునరుద్ధరించాలని. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 25న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కె యశోద, జిల్లా ఉపాధ్యక్షులు కె చంద్రం, టి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సంతోష్, కిష్టయ్య, జిల్లా నాయకులు రఘు, శివకుమార్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కు చెందిన

# 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల శిక్షణ పూర్తి.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గురువారం నిర్వహించిన పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వి. బి. కమలాసన్ రెడ్డి (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ). కరీంనగర్ లోని సిటీ ట్రైనింగ్ సెంటర్ లో రాచకొండ కమీషనరేట్ కి చెందిన 248 మంది ఏ ఆర్ కానిస్టేబుల్స్ 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి. బి. కమలాసన్ రెడ్డి ఐ.పి.ఎస్. (డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ) హాజరయ్యారు. వారితో పాటు ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ కూడా హాజరయ్యారు.ఈ కార్యక్రమినికి విచ్చేసిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. పరేడ్ లో పాల్గొన్న ట్రైనీ కాన్స్టేబుళ్లను ముఖ్యఅతిధి పర్యవేక్షించారు.సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్ మరియు శిక్షణ గురించి వివరించారు.శిక్షణ పొందిన వారిలో ఇంటర్ - 52 , గ్రాడ్యుయేట్-134 , పోస్ట్ గ్రాడ్యుయేట్- 22, ఎం బి ఏ-05 , బి టెక్ -32 , ఎం టెక్ - 02 ,




ఫార్మసీ -01 చదువుకున్నవారున్నారన్నారు.వీరికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామని అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు , భద్రత , పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అర్ప్స్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణ సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి గారు ఎంతో అన్ని విధాలుగా సహయపడ్డారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేసారు. విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్స్ వివరాలు:బెస్ట్ ఇన్ ఫైరింగ్ - ఆర్. రాకేష్ ,బెస్ట్ ఇన్ ఔట్ డోర్ - ఎన్. రాకేష్,బెస్ట్ ఇన్ ఇండోర్ - మహమ్మద్ అహ్మద్ పాషా , బెస్ట్ ఆల్ రౌండర్ - ఏ సురేష్ ,బెస్ట్ ఇన్ పరేడ్ కమాండర్ - ఎం. మహేష్ ఈ సందర్భంగా ముఖ్య అతిధి వి బి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్ ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ఎంతో కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారందిరిని అభినందించారు. శిక్షణలో చాలా వరకు ఉన్నత చదువులు అభ్యసించినవారే ఉండడం సంతోషం కలిగించిందన్నారు. పోలీస్ శాఖలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అన్నారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని , వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు. నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్నిపెంచాలన్నారు. ఫిసికల్ ఫిట్ నెస్ ని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీటీసీ లో 2019 - 2020 లో మీయావాకి పద్ధతిలో ఏర్పాటు చేసిన చిట్టడవిని సంరక్షిస్తున్నందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి సహిత శివపంచాయతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు

**మెదక్, నవంబర్ 21:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

మెదక్ పట్టణం 13 వ వార్డ్ ద్వారకా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి సహిత శివపంచాయతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం గురువారం కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ సులోచన ప్రభు రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలోకన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి పట్టణాల్లో,గ్రామసీమల్లో ఆరాధ్య దైవం అన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మెదక్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఘనంగా శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ లు కృష్ణ రెడ్డి, మామిళ్ళ. ఆంజనేయులు, ఆర్కే శ్రీనివాస్,జయరాజ్, నాయకులు లింగ రెడ్డి, చింతల. నరసింహులు , కేవల్.జగదీష్ మోహన్ రాథోడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# పరిశుభ్రతపై అవగాహన

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 21:**

రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల యందు గురువారం రోజున ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉదయ్ కిరణ్ విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాలను మరియు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కాలకృత్యముల తర్వాత మరియు భోజనానికి ముందు కాళ్లు,చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు.వ్యాధిగ్రస్తులు అయినప్పుడు ఆంటీ బయోటిక్స్ ను డాక్టర్ సలహా ప్రకారం వాడాలని సూచించారు సొంత వైద్యం చేసుకోకూడదని సూచించారు. సూక్ష్మజీవులు టాక్సిన్ ల బారిన పడకుండా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని సూచించారు.పంచదార ఆయిల్ ఫుడ్స్ ప్రాసెస్డ్ మాంసాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి విటమిన్లు పోషకాలు ఎక్కువగా ఉండే కూరగాయలను తినాలని, విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మకాయ ఆరెంజ్ లాంటి రసాలను తీసుకోవాలని,ప్రతి రోజు ఒక కోడిగుడ్డును తినాలని విద్యార్థులకు సూచించారు.పరిసరాలు పరిశుభ్రత పై క్విజ్ ను నిర్వహించి,విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ మోసరపు సంతోష్,డాటా కంప్యూటర్ ఆపరేటర్ పవన్, ఉపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్,మల్లేశం, గంగా జమున,సత్యనారాయణ,నాగరాజు, తిరుమల గంగాధర్,వనిత, శివానందం,పారిపెల్లి గంగాధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 21:**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు డాక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 134 మందికి కంటి పరీక్షలు చేయగా 44 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 1983 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ డిసీ మ్యాకల రమేష్,రేకుర్తి హాస్పిటల్ వైద్యులు ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు కుర్మా సుదర్శన్ రెడ్డి,లయన్స్ క్లబ్ సభ్యులు ఎద్దండి దివాకర్,బొడుగం అంజిరెడ్డి,సాంబారు శ్రీనివాస్, ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ బెక్కెం తిరుపతి,ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్,ప్రణయ్,యువకులు రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ మత్స్యకార దినోత్సవ ఉత్సవాలు-2024 ను ప్రారంభించిన

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 తెలుగు వెలుగు :**

పివి నరసింహా రావు మార్గంలోని అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ ఎంపీ అనీల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, ఫిషరీస్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఫీషర్ మెన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ ఫెర్నాండెజ్, మత్స్యకారులు.





# దారూర్ మండల కేంద్రంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవంబర్ 21 తెలుగు వెలుగు:**

పిఎసిఎస్ ధారూర్ ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన రైస్ మిల్లు, 1500 మెట్రిక్ టన్నుల గోదాములను ప్రారంభించిన స్పీకర్ 56 కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ.వ్యవసాయ మార్కెట్ కమిటీ, ధారూర్ ఆద్వర్యంలో మార్కెట్ యార్డులో మరియు నాగసముందర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు. ఈసందర్భంగా జరిగిన రైతుల సభలో స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరం కలిసి ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలి.వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాను.వికారాబాద్ జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తాను.జిల్లాలో పర్యాటక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయి. టూరిజం ప్రమోషన్ ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో మెజారిటీ అమలవుతున్నాయి.నేను స్పీకర్ హోదాలో ఉన్నప్పటికి ప్రజలకు వాస్తవాలు తెలియచేయాలి.గత ప్రభుత్వ తొమ్మిదిన్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయింది.నెలకు ఏడు వేల కోట్ల రూపాయలు వడ్డీ, వాయిదాలకే పోతుంది. లేకపోతే అన్ని హామీలను అమలు చేసేవారు.అర్హులైన రైతులందరికీ రైతు రుణమాఫీ అందుతుంది, రైతులు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు.త్వరలోనే మహిళలకు నెలకు 2500 రూపాయల సహాయం కూడా అందుతుంది.ప్రజలకు మంచి పనులు చేయడానికి అవసరమైన బలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందించాలని మనం రోజు భగవంతుని ప్రార్థించాలి, వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరం కోరుకోవాలి.ఈ ఏడాది మంచిగా వర్షాలు కురిసాయి, బోర్లు, బావులలో నీళ్ళు బాగున్నాయి, వరి సాగు బాగా పెరిగింది, దిగుబడి కూడా మంచిగా వచ్చింది.అకాల వర్షాలు, తుఫానులు లేకపోవడంతో పంట కోతలు సాఫీగా జరుగుతున్నాయి.ఈ ఏడాది సన్నాలకు మంచి డిమాండ్ ఉన్నది. ప్రవేటు మిల్లర్లు పోటీ పడి కొంటున్నారు.రైతులకు నా విజ్ఞప్తి, మీకు మంచి రేటు ఎక్కడ ఉంటే అక్కడ అమ్ముకోండి, తక్కువ ధరకు అమ్ముకోవద్దు.ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్ధతు ధర వస్తుంది.తేమ 8 శాతం లోపల ఉండాలి, రైతులకు నా విజ్ఞప్తి, మంచిగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురండి, తాలు, మట్టి లేకుండా శుభ్రంగా తీసుకురండి, ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేస్తారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి వారం పది రోజుల్లో రైతుల బ్యాంకు అకౌంట్లలోకి డబ్బులు వేస్తారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే రైతులందరికీ బోనస్ వస్తుంది.కొంతమంది అనవసరంగా రాద్ధాంతం చేయడానికి ప్రయత్నాలు





చేస్తున్నారు. ఇది సరికాదు, బోనస్ ఇచ్చి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంది.దిగుబడి బాగుంది, రేట్ మంచిగా ఉన్నది, రైతులు సంతోషంగా ఉన్నారు, మాకు అది చాలు.కరంటు మంచిగా వస్తున్నది, విత్తనాలు, ఎరువులకు కొరత లేదు.రైతులు బాగుపడినా కొంతమందికి బాధ ఉంటుంది, ఏడిచేటోళ్ళు ఏడుస్తానే ఉంటారు, వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు.రైతులు బాగుండాలన్నదే మా లక్ష్యం, ఇది రైతుల మేలు కోరే ప్రభుత్వం, రైతులకు అండగా ఉంటున్న ప్రభుత్వం.మా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నా సూచన మీరు స్థానికంగా అందుబాటులో ఉంటూ కొనుగోళ్ళు సాఫీగా జరిగేటట్లు చూడండి, ఏది ఏమైనా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదీ.

# పంచాయతీ సర్పంచ్‌లకు గుడ్ న్యూస్ !

### పెండింగ్ బిల్లుల చెల్లింపుకు ప్రభుతం సుముఖం!!

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ సర్పంచ్ లకు గుడ్ న్యూస్ చెప్పనున్నారు. త్వరలోనే పంచాయతీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకూ పంచాయతీలకు సంబంధించి 750 కోట్ల రూపాయల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం బకాయీ పెట్టిన 1,200 కోట్లకు పైగా పంచాయతీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. ఇటీవల కాలంలో బిల్లులు చెల్లించాలంటూ సర్పంచ్ లు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. పలు చోట్ల ధర్నాలు చేసిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను దశల వారీగా క్లియర్ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమయింది. నిధులతో జరిగిన పనులపై ఆరా తీసే పనిలో సరకార్ పడింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ లో ఉన్న బిల్లుల వివరాలను ఇవ్వాలని కోరింది. పంచాయతీల వారీగా పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి? ఎప్పుడు పూర్తయ్యాయి? వంటి వివరాలను అందించాలని పంచాయతీరాజ్ శాఖ కలెక్టర్లను కోరింది. అయితే ఇప్పటి వరకూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల్లో చేపట్టిన పనుల్లో 588 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ప్రాథమికంగా తేలింది. పంచాయతీ బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్ లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటంతో రేవంత్ ప్రభుత్వం ఈ బిల్లులను క్లియర్ చేయాలని నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్ లకు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలను బలంగా పంపేందుకు ఈ బిల్లులను క్లియర్ చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. అదే జరిగితే సర్పంచ్ లు అందరూ హ్యాపీగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం అయింది. ఈ నిధుల విడుదలతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగపడుతుందని భావిస్తుంది.

# లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

### హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.






# మరో వారంలో డీఎస్సీ కొత్త సిలబస్ విడుదల

### మెగా డీఎస్సీపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ

**అమరావతి,నవంబర్21తెలుగు వెలుగు:**




మెగా డీఎస్సీకి సంబంధించి మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ చేశారు. మరో వారం రోజుల్లో డీఎస్సీ కొత్త సిలబస్ జారీ చేస్తామని అన్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ కంటే ముందుగానే సిలబస్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు..మెగా డీఎస్సీపై కూటమి సర్కార్ రోజుకొక్క అప్‌డేట్ విడుదల చేస్తుంది. ఇప్పటికే విడుదలకావల్సిన డీఎస్సీ నోటిఫికేషన్ పలు కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే తిరిగి ఎప్పుడు జారీ చేస్తారన్న దానిపై స్పష్టత కొరవడింది. ఎస్సీ వర్గీకరణపై నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిన తర్వాతే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. డీఎస్సీ నోటిఫికేషన్ 2, 3 నెలలపాటు వాయిదా వేసినప్పటికీ అనుకున్న సమయానికి టీచర్ల భర్తీ చేస్తామని గట్టిగా చెబుతుంది.ఇదిలా ఉంటే ఇప్పటి వరకూ ఏపీ విద్యాశాఖ డీఎస్సీ సిలబస్‌కి సంబంధించి నిర్దిష్ట ప్రకటన జారీ చేయలేదు. పాత సిలబస్ ప్రకారంగానే డీఎస్సీ నిర్వహిస్తామని గతంలో చెప్పినప్పటికీ తాజాగా ఈ నిర్ణయంపై యూటర్న్ తీసుకుంది. డీఎస్సీ నిర్వహణకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున అభ్యర్థుల సన్నద్ధత కోసం ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వారం రోజుల్లో డీఎస్సీ సిలబస్‌కు సంబంధించిన ప్రటకన విడుదల చేయనుంది. డీఎస్సీ నోటిఫికేషన్ కంటే ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు నవంబర్ 20వ తేదీతో ముగిసింది. నవంబరు 19న రాత్రి 8 గంటల వరకు మొత్తం 2,48,174 దరఖాస్తులు అందాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ ఛైర్మన్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. పేపర్ 1కు 71,655, పేపర్ 2కు 1,55,971, రెండు పేపర్లకు కలిపి 20,546 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు వివరాల్లో పొరపాట్లు ఉంటే నవంబరు 22లోపు సవరించుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ టెట్ హాల్ టికెట్లు డిసెంబర్ 26న విడుదలవుతాయి. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి జనవరి 20వ తేదీ వరకు టెట్ ఆన్‌లైన్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 5వ తేదీన ఫలితాలను ప్రకటిస్తారు.

# ముదురుతున్న రామ్ చరణ్ దర్గా వివాదం..

### క్షమాపణకు అయ్యప్ప స్వాములు డిమాండ్

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



అయ్యప్ప మాలధారణ వేసిన సినీ నటుడు రామ్ చరణ్ తేజ్ దర్గాను సందర్శించడం తీవ్ర దుమారం రేపుతోంది. మాలలో ఉండీ ఉర్సు ఉత్సవాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదంపై హిందూ సంఘాలు తప్పుబడుతున్నాయి. చెర్రీ సతీమణి ఉపాసన దానిపై వివరణ ఇచ్చినా కూడా రామ్ చరణ్ క్షమాపణ చెప్పాల్సిందేనని అయ్యప్పస్వామి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మాల నియమాలకు విరుద్ధంగా వ్యవహరించిన రామ్ చరణ్ క్షమాపణ చెప్పాలని కోరుతున్నాయి.కడప నగరంలోని అమీన్‌పూర్ పెద్ద దర్గా ఉర్సు వేడుకల్లో రామ్ చరణ్ పాల్గొనడం.. అక్కడ ప్రార్థనలు చేయడం తీవ్ర దుమారానికి తెర రేపింది. అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు రామ్ చరణ్ దర్గా సందర్శనను తప్పుబడుతున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం అయ్యప్ప జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విలేకరుల సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకులు గాంధీ కృష్ణ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. 'అయ్యప్ప మాలధారణలో ఉండి అయ్యప్ప భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మెగా హీరో రామ్ చరణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. పవిత్రమైన అయ్యప్ప మాల ధరించి మాల నియమాలకు విరుద్ధంగా బొట్టును తొలగించడమే కాకుండా దర్గాను సందర్శించడం ధర్మానికి విరుద్ధమని స్పష్టం చేశారు. ధర్మాన్ని కాపాడతానంటూ ఓవైపు ఏపీ డిప్యూటీ సీఎం, రామ్ చరణ్ బాబాయి పవన్ కల్యాణ్ శ్రమిస్తుంటే అదే కుటుంబంలో జన్మించిన రామ్ చరణ్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం విచారకరమని పేర్కొన్నారు. రామ్‌చరణ్ బేషరత్‌గా అయ్యప్ప భక్తులకు, యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్ధృతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి

**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-**

రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముర్ము ను రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు.నగర మేయర్ విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటొకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతి ను స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# అన్ని వర్గాలకు అండగా, కాంగ్రెస్ ఏజెండా

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనాపూర్ బక్కప్ప

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

మండలంలోని కోనాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు మరియు కళాకారుల బృందం ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు అమలు గురించి ప్రజలకు పాటల రూపంలో వివరిస్తూ తెలియచేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని మరెక్కమారు తెలియచేయడం జరిగింది,అలాగే హామీలు అమలు చేస్తూ,ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన కొద్దీ రోజుల్లోనే ప్రజలకు దగ్గరైన ప్రభుత్వం కాంగ్రెస్ అని కొనియాడారు,ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మంచి ప్రజలకు కనిపిస్తుందని అన్నారు,ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్నా నమ్మకాన్ని ప్రతిదాన్ని నెరవేర్చే విదంగా కార్యక్రమలు చేస్తున్నాం అన్నారు.....ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజి దశరథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల శివకుమార్, గోప్లరాం వీరన్న, మౌలానా,మాక్బూల్,విఠల్,అంజి రెడ్డి,శివకుమార్, రాంరెడ్డి, జగదీష్, ఈశ్వరయ్య, సంగయ్య, వీరన్న,రాజు,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు...





# రంగుమారుతున్న తుంగభద్ర నీరు

### కాలుష్యంపై ప్రజలు,రైతుల ఆందోళన

**బెంగళూరు,నవంబర్21తెలుగు వెలుగు:**

ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీరు రోజురోజుకు రంగుమారుతోంది. కలుషిత నీటి వల్ల ఎక్కడ అనారోగ్యానికి గురవుతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో అల్పపీడనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈ కలుషిత నీటి వల్ల రబీ పంటలో కూడా దెబ్బతింటాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కొప్పాళ, విజయనగర, బళ్లారి, రాయచూరు జిల్లాలకు కూడా ఈ జలాశయం నుంచి తాగునీరు అందుతుంది. రైతు సంఘ నాయకులు సింధిగేరి గోవిందప్ప మాట్లాడుతూ జలాశయానికి పైభాగంలో ఉండే హరప్పనహళ్లి, హగరి బొమ్మనళ్లి, తదితర ప్రాంతాల్లోని కర్మాగారాలు వ్యర్థ పదార్థాలను జలాశయంలోకి వదులుతుండటం వల్ల నీరు కలుషితమై పచ్చరంగులోకి మారుతున్నాయన్నారు. దీని వల్ల ఇటు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అలాగే వేసవి సమయంలో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి జలాశయంలో నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే జలాశయం ఎదుటనే నిరసనలు చేపడతామని హెచ్చరించారు.



# దేశానికే వెన్నెముకైనా రైతన్నపై నీవు చేసిన దమనకాండను ప్రశ్నిస్తే వణుకెందుకు రేవంత్ రెడ్డి...? :

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మానుకోట మహాధర్నా అనుమతులను నిరాకరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేశానికే వెన్నెముక అయిన రైతు భూములను ఫార్మాసిటీ పేరుతో అల్లుడి కోసం బలవంతంగా లాక్కుంటుంటే,రైతులపై నీవు చేసిన దమనకాండను,రైతు వ్యతిరేక విధానాలను మా నాయకుడు కేటీఆర్ ప్రజల్లోకి తీసుకెళ్తుంటే నీ వెన్నులో వణుకెందుకు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలి,రైతు రాజులా బ్రతకాలి అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా,రైతు రుణమాఫీ,రైతుబంధు వంటి పథకాలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగగా మారిస్తే,ప్రభుత్వము మారిన 11 నెలల్లోనే నీ అనాలోచిత నిర్ణయాలతో రైతాంగాన్ని,వ్యవసాయాన్ని దండుగగా మారుస్తున్నావ్. ఫార్మా సిటీకి ఎందుకు పనికిరాని బీడు భూములుతీసుకోవాలి.కానీ కాంగ్రెస్ మాత్రం వ్యవసాయం వద్దు..ఫార్మా సిటీయే ముద్దు అనేట్టుగా పచ్చటి భూములను లాక్కుంటూ రైతుల నోటి కాడి బుక్కనుల్లాకుంటుంది. వ్యవసాయంపై ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మహాధర్నా చేపట్టేందుకు సిద్ధమవగా మహాధర్నాకు అనుమతులు లేవంటూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హేయమైన చర్య. పోలీస్ శాఖను మీకు ఇష్టం వచ్చినట్లుగా వినియోగించుకొని మహాధర్నా కార్యక్రమాన్ని ఆపవచ్చు కానీ, ప్రజల్లో రోజురోజుకు మీ ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోలేరు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల వాణిని ప్రభుత్వానికి వినిపించాల్సిన బాధ్యత




మాపై ఉంది.ప్రజల సమస్యలపై నిత్యం పోరాడే మా నాయకులు కేటీఆర్ ప్రభుత్వ తాటకు చప్పులకు భయపడే రకం కాదు.మాది ఉద్యమ పార్టీ.పోరాటాలు,అరెస్టులు,జైల్లు మాకు కొత్తేమి కాదు.ప్రజల పక్షాన నిలబడతాం,ప్రజల కోసం కొట్లాడుతాం.. అలుపెరుగని పోరాటం చేస్తాం..

# సరస్వతీ విద్యామందిర్ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన

## శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

విద్యార్థులని సమాజాన్ని సన్మార్గంలో తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందనీ శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం పేర్కొన్నారు.శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మరియు పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా వస్త్రాలు అందచేశారు. అనంతరం వ్యాసరచన, కవిత్వం, ప్రశ్నావినోదము లాంటి విభిన్నపోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేశారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ విద్యార్ధి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్ననేటి బాలలే రేపటి జాతి రత్నాలని వాఖ్యానించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. సరైన పద్ధతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరవంగా ఉండి, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే శ్రీరంగం ఫౌండేషన్ తరపున పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, విశ్రాంత ప్రత్యేక మెట్రోపాలిటీ మేజిస్ట్రేట్ ఎం.ఎం.విజయ జ్యోతి, అడ్వకేట్ రజిని, రూప యాచంద్ర, సంధ్య ఆకూరి, కందగట్ల కవిత రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రహరీ గోడ నిర్మాణానికి త్వరలోనే చర్యలు:

## ఐ.ఎన్.టి.యూ.సీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్,మగ్దూం నగర్లోని శ్రీనివాస్ నగర్ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య గౌడ్ తెలిపారు.గురువారం సదరు పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ఏర్పడి దాదాపుగా 20 సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రహరీ గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని,ఎన్నిసార్లు స్వయంగా ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదని మండిపడ్డారు.అనంతరం మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు.పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మింప చేస్తానని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ఆయన హామీ ఇచ్చారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థుల అల్పాహార జావాను వారితో కలిసి తాగారు.మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయిలు రావటం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు వివరించారు.మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన జీతభత్యాలు,మెస్ చార్జీలను పెంచే విధంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్,ఉపాధ్యాయులు మహిపాల్,విద్యార్థులు పాల్గొన్నారు..



# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన..

## బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేరిలింగపల్లి ఎస్.ఎం.ఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కొండాపూర్ మసీద్ బండ హైదరాబాద్ శేర్లింగంపల్లి నియోజక వర్గం ఏరియాలో రాహుల్,అర్మేంద్ర కుమార్,మనీష్ అనే భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్ శివ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుండి పని చేయడం జరుగుతుంది.వాళ్లకు గత సంవత్సరం 2023 డిసెంబర్ నెల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ ఏదోరకంగా మభ్యపెడుతూ కార్మికులను పంపించేవారు.కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి భవన నిర్మాణ కార్మికుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులకు జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.ఆ తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన ఎస్.ఎం.ఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ శివ తో మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం గురించి పలుమార్లు చర్చించి,కార్మికులకు రావలసిన మొత్తం వేతనం 85000/-వేల రూపాయలు ఇప్పించడం జరిగింది.భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున,మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



# అయ్యప్ప స్వామి దేవాలయంలో రావు కార్తీక్ రావు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం...

## ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి ఆలయంలో రావు కార్తీక్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. మహాపడి పూజలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్ పల్లీ వాస్తవ్యులు కార్తీక్ రావు స్వామి ఆహ్వానం మేరకు కూకట్ పల్లీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు యోగి శర్మ కరకములచే నిర్వహించిన పడి పూజలో వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని అయ్యప్ప స్వామి కృపకుపాత్రులైనారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అల్పహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# కమీషనర్ కి వినతి పత్రం ఇచ్చిన

## బాచుపల్లి సి.పి.ఐ మండల కార్యదర్శి పాలబిందెలా శ్రీనివాస్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను,రోడ్డు అక్రమనలను ఆపాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షాబీర్అలీ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగినది.దీనిపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి.జీం2 పర్మిషన్ తీసుకొని జీం4,జీ ం5 బహుళ అంతస్థులు కడుతున్నారు అని అన్నారు.నిజాంపేట్ 90,94లో కూడా ఇలాంటి నిర్మాణాలు అనేకం జరిగాయి అని అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు వీటీ పై దృష్టి పెట్టకుండా ఆ అధికారం మా చేతుల్లో లేదు అని చేతులు ఎత్తేశారు అని గుర్తు చేశారు.ఇప్పుడు అదే ఆదునుగా అక్కడి బిల్డర్లు రోడ్డును కూడా వదలకుండా రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు అని అన్నారు.అలాగే ఇక్కడ నిజాంపేట్లో కబ్జాలకు ప్రధాన కారణం సర్వే నెంబర్లో స్థలం, అంటే పొజిషన్ ఒకటి ఉంటది. డాక్యుమెంట్స్ పత్రాలు ఒకటి ఉంటాయి.ఆ రెండు కలిపి కబ్జాలు చేస్తున్నారు.ప్రభుత్వ స్థలాల ప్రక్కన ప్రవేటు స్థలం ఉంటుంది.ఆ సర్వే నెంబర్ వేసి కబ్జా దర్జాగా చేస్తున్నారు.దీని పై హైడ్రా దృష్టిలో ఉంది అని అన్నారు.అలాగే ప్రగతి నగర్ సాయి కీర్తి లేఔట్ అనుకోని ఉన్నా రోడ్డును పూర్తిగా ఆక్రమించి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు.పై వాటి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో వచ్చి కూల్చివేశారు.ఇప్పుడు ఏ కమిషనర్,అధికారులు స్థిరంగా లేకపోవడంతో కబ్జాదారులు ఇదే ఆదునుగా కబ్జాలకు పాల్పడుతున్నారు.కనుక వీటిని వెంటనే తొలిగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రతిగటిస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఆశీ యాదయ్య,చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు..



# జగద్గిరిగుట్ట పైన గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం లభ్యం..

**తెలుగు వెలుగు ప్రతినిధి**


జగద్గిరిగుట్ట లో గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం లభ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మెట్ల ప్రాంగణంలో కట్ట వద్ద సుమారు 55 సంవత్సరాలు వృద్ధ వ్యక్తి మృతి చెందాడు.మృతుడి వంటి తెలుపు,నలుపు రంగు షర్టు,నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు.ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపడితే వెంటనే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఫోన్ నెంబర్ 87125 68311,హెడ్ కానిస్టేబుల్ జాన్ 9676699983,పోలీస్ స్టేషన్ 8712663229 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్సై శంకర్ కోరారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..



# మాజీ ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని..

## బీఆర్ఎస్ నేతపై ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరోపణ

**హైదరాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**



తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ ఆక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు. పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కానుకగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయపడుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది. ఈ మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా%ా% కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.గతంలోనూ ఈ బీఆర్ఎస్ నేతపై అనేక ఆరోపణలున్నాయి. ఓసారి బహిరంగ వేదికపై నుంచి జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చిన శంకర్ నాయక్.. ఇష్టంవచ్చినట్లు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. తన గురించి ఏం రాయాలన్నా తనను అడిగి రాయాలని హుకుం జారీ చేశారు. అలాగే.. మరో సందర్భంలో హరితహారం కార్యక్రమంలో మహిళా కలెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించి వార్తల్లో నిలిచారు. వేదికపైనే మహిళా కలెక్టర్ ని ఇబ్బందికరంగా తాకడంతో.. తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పట్లో ఈ విషయంలో ఏకంగా కేసీఆర్ సైతం కలగజేసుకోవాల్సి వచ్చింది.

# చట్టాలకు లోబడే నడుచుకుంటాం..

## ఆరోపణలపై అదానీ గ్రూప్ వివరణ

**న్యూఢిల్లీ,నవంబర్21తెలుగు వెలుగు:**



సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచం ఇవ్వడానికి చూశారంటూ అమెరికా ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్స్ ఖండిచింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని అభిప్రాయపడింది. చట్టాలకు లోబడే తమ గ్రూప్ నడుచుకుంటుందని పేర్కొంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించింది. దోషులుగా తేలే వరకు నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందని పేర్కొంది. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూప్స్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని తెలిపారు.తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా దీనిని పాటిస్తామని పేర్కొన్నారు. చట్టాలకు లోబడి వ్యవహరిస్తూ వాటిని గౌరవిస్తామని, పెట్టుబడిదారులు, వాటాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే సోలార్ పవర్ ప్రాజెక్టులు దక్కించుకోవడంలో భాగంగా అదానీ గ్రూప్ రూ.2.100 కోట్లు లంచం ఇవ్వాలనుకున్నారని, దీని గురించి తప్పుడు సమాచారం ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్స్ ఆరోపణలు చేశారు. దీంతో గౌతమ్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదయ్యాయని అమెరికా అధికారులు పేర్కొన్నారు. ఈ దెబ్బతో అదానీ స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. మరోవైపు రాజకీయాల్లోనూ ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. అదానీ గ్రూప్స్ కంపెనీలతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వాలపై విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారంతో బీజేపీపై నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. దేశంలో ప్రధాని అండతో అదానీ కుంభకోణాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# అంతర్జాతీయ ప్రభావం.. ఆదానీపై కేసు వ్యవహారం

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి,నవంబర్21తెలుగు వెలుగు:**

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నేలచూపులు చూశాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. వరుస నష్టాలకు బ్రేక్ వేస్తూ గత ట్రేడింగ్ సెషన్‌లో లాభాలు చవిచూసిన సూచీలు.. మరోసారి తన నష్టాల పరంపరను కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, అదానీ గ్రూప్ ఛైర్మన్‌పై అమెరికాలో అభియోగాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. దీంతో బీఎస్‌ఈ దాదాపు రూ.6 లక్షల కోట్లు క్షీణించి నష్టాలను మూటగట్టుకుంది. సెన్సెక్స్ ఉదయం 77,711.11 పాయింట్ల (క్రితం ముగింపు 77,578.38) వద్ద లాభాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 76,802.73 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 422 పాయింట్ల నష్టంతో 77,155.79 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 168.60 పాయింట్ల నష్టంతో 23,349.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 7 పైసలు క్షీణించి జీవనకాల కనిష్ఠమైన 84.49కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 2671 వద్ద ట్రేడవుతోంది. సోలార్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూపు భారత్‌లో లంచాలు ఇవ్వజూపిందన్న ఆరోపణలపై గౌతమ్ అదానీ సహా పలువురిపై అమెరికాలో కేసు నమోదైంది. దీని ప్రభావంతో అదానీ గ్రూపు స్టాక్స్ అన్నీ నష్టపోయాయి. దీని ప్రభావం సూచీలపై పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండడం కూడా మదుపర్ల భయాలకు కారణమైంది. దీర్ఘ శ్రేణి క్షిపణులను రష్యా భూభాగంపైకి ప్రయోగించేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో పుతిన్ తమ అణువిధానాలను సవరించడం యుద్ధ భయాలను పెంచింది. మరోవైపు దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్ వరుస నష్టాలకు కారణంగా నిలుస్తున్నాయి.

# పేదలకు అందని ఉచిత రేషన్

## విస్తుపోయే నిజాలు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్21తెలుగు వెలుగు:**

భారతదేశంలో ఉచిత రేషన్ పథకాన్ని ప్రారంభించినా అది పేదలకు అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ లక్ష్యం నెరవేరడం లేదని తెలుస్తోంది. దీని ఉద్దేశ్యం తిండి లేని పేదలకు పట్టెడన్నం పెట్టడం. ఈ పథకం కింద ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ అందజేస్తుంది. అయితే ఈ రేషన్ నిజంగా పేదలకు అందుతున్నాయా లేక మరెక్కడైనా వినియోగిస్తున్నారా అనే ప్రశ్న తలెత్తుతోంది. దీని వల్ల దేశం దాదాపు రూ.69,000 కోట్ల నష్టాన్ని చవిచూస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ నివేదికలో ఈ దావా పడింది. ప్రతి సంవత్సరం రూ. 69,000 కోట్ల విలువైన రేషన్ దేశం నుండి పోతుంది. దీని వలన దేశానికి భారీ నష్టం జరుగుతుంది. ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన 81 కోట్ల మంది నిరుపేదలకు ఈ రేషన్ వస్తుంది. సుమారు 2 కోట్ల టన్నుల బియ్యం, గోధుమలు బహిరంగ మార్కెట్‌లో విక్రయించబడుతున్నాయి లేదా పేదలకు చేరేలోపు వేరే చోటికి పంపబడతాయి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్) నివేదికలో ప్రస్తుతం రేషన్ దొంగతనం సమస్య తగ్గుముఖం పట్టిందని, అయితే ఇప్పటికీ అది పూర్తిగా తొలగిపోలేదని పేర్కొంది. 2011-12లో 46శాతం రేషన్ దొంగిలించబడింది. అది ఇప్పుడు 28శాతానికి పడిపోయింది. ఇది ఆందోళన కలిగించే అంశం, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది.డిజిటల్ వ్యవస్థ లేకపోవడం, అవినీతి దొంగతనానికి ప్రధాన కారణమని చెబుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ , నాగాలాండ్ , గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఎక్కువగా అల్లర్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా డిజిటల్ ట్రాకింగ్ సదుపాయం లేని ఈశాన్య రాష్ట్రాల్లో( దొంగతనాల ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు ఈ విషయంపై దృష్టి పెట్టాయి. బీహార్‌లో రేషన్ దొంగతనం గణనీయంగా తగ్గింది, అది 68.7? నుండి 19.2?కి తగ్గింది. పశ్చిమ బెంగాల్ గురించి మాట్లాడితే 9? మాత్రమే తగ్గింది. అయితే, రేషన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయడం, పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్‌లను ఉపయోగించడం వల్ల ఈ మెరుగుదల వచ్చింది. ఉచిత రేషన్‌కు బదులుగా నగదు బదిలీ, వోచర్ లేదా ఫుడ్ స్టాంప్ విధానాన్ని అవలంబిస్తే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. నిరుపేదలకు నేరుగా ఆర్థిక సహాయం అందితే, ఈ పథకం నిజమైన ప్రయోజనం పొందుతుంది. అలాగే ప్రతి రేషన్ షాపులో డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ తప్పనిసరి చేయాలి. అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నామని నివేదికలో చెప్పినప్పటికీ సమస్య తీరలేదు. దేశంలోని రేషన్ కుడి చేతికి అందేలా, పేదలకు పూర్తి హక్కులు అందేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.



# మహిళల భద్రతకు కఠిన చర్యలు

**భూకబ్జా చేస్తే ఊచలు లెక్కించాల్సిందే**
**తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదలబోం**
**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్,పోలీసు వ్యవస్థ బలోపేతం**
**వైకాపా హయాంలో చట్టాల దుర్వినియోగం**
**అసెంబ్లీ సిఎం చంద్రబాబు వెల్లడి**

**అమరావతి,నవంబర్21తెలుగు వెలుగు:**

భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేశామన్నారు. గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని హెచ్చరించారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని.. కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని అన్నారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు. పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు. 'తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే



ఉద్యోగులుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టులు పెట్టించారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా.. దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయించడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను' అని చంద్రబాబు అన్నారు.'ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వావానాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకు నేందుకు రాజధానిలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

# గ్లోబల్ వాయిస్ విషయంలో నరేంద్రమోదీనే టాప్

**న్యూఢిల్లీ,నవంబర్21తెలుగు వెలుగు:**

విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధానపరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయి పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం - ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. విదేశాంగ విధానం అంటే సాధారణ ప్రజలకు సంబంధం లేదనే భావన చాలా మందిలో ఉంటుంది. కాని మోదీ ప్రధానిగా ఉన్న ఈ పదేళ్ల కాలంలో ఆ భావన తొలగిపోయింది. విదేశాంగ విధానపరంగా మోదీ సర్కారు తీసుకున్న చొరవలు అంతర్జాతీయంగా భారత్ స్థాయిని పెంచడంతో పాటు భద్రత, ఆర్థిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేశాయనే చెప్పాలి.. ముఖ్యంగా మోదీ సర్కారు అనుసరిస్తున్న విదేశాంగ విధానం %-% ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతి మార్మోగేలా చేస్తోంది. మోదీ సర్కారు ప్రస్థానంలో దానికి సంబంధించిన ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి%ొ% అది జీ20 అయినా.. కాప్ 19, జీ7 ఇలా ఏ వేదికైనా భారత్ విధానాలను స్పష్టంచేయడంతోపాటు.. అనేక విషయాలపై ప్రధాని మోదీ క్లారిటీ ఇస్తారు.. అందుకే.. ప్రపంచ దేశాల్లో భారత్ క్రేజ్ విపరీతంగా పెరిగిందని చెప్పవచ్చు.రాష్ట్రానికి, దేశానికి అత్యున్నత రాజ్యాంగ పదవుల్ని నిర్వహించిన మోదీ పాలన తనకంటూ ఓ ప్రత్యేకతను, గుర్తింపును పొందారు.. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో తన మార్క్ ను పదిలంగా ఉండిపోయేలా చేశారు.. వేదిక ఏదైనా సరే తన వాగ్ధాటితో అందరినీ ఆకట్టుకుంటారు.. భారత్ లక్ష్యాలను సాధించడం కోసం ఎల్లప్పుడూ స్పష్టమైన విధానాలతో ముందుకు సాగుతారు.. అది దౌత్యం అయినా.. వార్నింగ్ అయినా.. ఆయన స్టైలే వేరు.. మూడో సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నరేంద్రమోదీ.. ప్రపంచంలోనే కీలక నేతల్లో ఆయన ఒకరిగా నిలిచిపోయారు.. అంతేకాకుండా.. మోదీ వాయిస్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వినిపిస్తోంది.. అంతేకాకుండా.. పలు దేశాలు సైతం తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానాలు అందుకున్న కీలక నేతల్లో మోదీ ఒకరు.. భారత్ వాయిస్ ను గ్లోబల్ చేసిన ఘనత మోదీకే దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పవచ్చు.. అయితే.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి విదేశాల్లో అత్యధిక ప్రసంగాలు చేసిన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ



మరో ఘనతను సాధించారు.. తన గయానా పర్యటన సందర్భంగా, ప్రధాని నరేంద్ర మోదీ నవంబర్ 21న గయానీస్ పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఇది తన ప్రపంచ దౌత్య రంగంలో మరో ముఖ్యమైన ఘట్టాన్ని సూచిస్తుంది.విదేశీ దేశాల పార్లమెంటులలో భారత ప్రజల తరపున ప్రధాని మోదీ ప్రసంగించడం ఇది 14వ సందర్భం.. విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి అత్యధిక ప్రసంగాలు చేసిన భారత ప్రధానిగా నరేంద్రమోదీ మరో చరిత్రను లిఖించారు.విదేశీ పార్లమెంటులను ఉద్దేశించి ఆయన చేసిన 14 ప్రసంగాలు మన్మోహన్ సింగ్ చేసిన ప్రసంగాల సంఖ్య కంటే రెట్టింపు.. మన్మోహన్ సింగ్ 7 ప్రసంగాలు మాత్రమే చేశారు. ఇందిరాగాంధీ నాలుగుసార్లు విదేశీ చట్టసభల్లో ప్రసంగించగా, జవహర్‌లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రసంగించారు. రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇలా రెండు ప్రసంగాలు చేయగా, మొరార్జీ దేశాయ్, పివి నర్సింహారావు వంటి వారు ఒక్కసారి మాత్రమే ప్రసంగించారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. సంవత్సరాలుగా, ప్రధాని మోదీ అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా వరకు ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత సభలలో ప్రసంగాలు చేశారు. ఖండాంతరాలు దాటిన అతని ప్రసంగాలు.. ప్రపంచ వేదికపై భారతదేశ గుర్తింపు పెరుగుతుందనడానికి నిదర్శనం..

# అద్దె బకాయిలు చెల్లించని మాజీ ఎమెమెల్యే

**నోటీసులు ఇచ్చిన స్పందించని**
**ఆశన్నగారి జీవన్ రెడ్డి**
**మరోమారు బకాయిల కోసం**
**ఫైనాన్స్ కంపెనీ నోటీసులు**

**నిజామాబాద్,నవంబర్21తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులుమరోమారు షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అద్దెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు.బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అ÷-దదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.

